17 వ
సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
గురువారం,20 జూన్ 2024
1

## మంత్రి రామానాయుడుకు శుభాకాంక్షలు తెలిపిన ఆర్డీవో



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ను నరసాపురం ఆర్డీవో డాక్టర్ ఎం.అచ్యుత అంబరీస్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు పుష్ప గుచ్ఛాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నర్సాపురం డివిజన్‌లో పరిపాలనాపరమైన అంశాల గురించి ఆర్డీవోతో మంత్రి చర్చించారు.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు శుభాకాంక్షలు తెలిపిన చింతమనేని



**విజయవాడ/పెదవేగి, మేజర్‌న్యూస్** :రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, రాష్ట్ర పంచాయతీరాజ్ ,అటవీ పర్యావరణ శాఖల మంత్రి ,జనసేనపార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌కు దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం విజయవాడలోనిస్థానిక నీటిపారుదల శాఖ అతిథి గృహంలో, మంత్రి పవన్ కళ్యాణ్‌క్యాంపు కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా చింతమనేని ప్రభాకర్ వెళ్లి, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# జగన్‌కు అధికార దాహం

- అన్నదాతకు సేవ చేసే ధ్యాసే ఆయనకు లేదు
- మురుగు డ్రైన్లు, పంట కాలువల ప్రక్షాళన చేపట్టండి
- ఇరిగేషన్,డ్రైనేజీ,కన్జర్వెన్సీ అధికారులతో మంత్రి 'నిమ్మల' సమీక్ష



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** జగన్‌కు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయాలనే అధికార దాహం తప్ప అన్నదాతకు సేవ చేయాలనే ధ్యాసే లేదని రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రినిమ్మల రామానాయుడు అన్నారు. ఆయన కార్యాలయంలో బుధవారంఇరిగేషన్,డ్రైనేజీ, కన్జర్వెన్సీ శాఖల పనితీరుపై ఆయా శాఖల ఉన్నత అధికారులు, ఉద్యోగులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ప్రస్తుత వర్షాకాలంలో వ్యవసాయం ముంపు బారిన పడకుండా పంట కాలువలు, మురుగు డ్రైన్లలో తూడు,గుర్రపు డెక్కతొలగింపువంటిపనులుయుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.గోదావరిపరివాహకగ్రామాల్లో బలహీనంగా ఉన్న ఏటిగట్టుపటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. అన్నదాతను నిర్లక్ష్యం, దగా చేసినందు వల్లే జగన్‌ను ప్రకృతి శపించి 11 సీట్లే పరిమితం చేసిందన్నారు. మురుగు డ్రైన్లు, పంట కాలువలలో గట్లు పటిష్టతకు కాంక్రీట్ గోడలు, తలుపుల మరమ్మత్తులు, అవుట్ స్లూయిస్ వంటి పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలతో ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులనుకోరారు.మొగల్తూరు,పాలకొల్లు,కొంతేరు,కాజ,దమయ పర్తి ,బెజవాడ కోడు మేజరు మీడియం డ్రైన్లలోదట్టంగా,తూడు పెరిగిందని మంత్రి రామానాయుడు తెలిపారు. సమీక్షా సమావేశంలో ఇరిగేషన్ ఎస్.ఈ (ధవలేశ్వరం) జి శ్రీనివాస్,ఈఈ ఎం దక్షిణామూర్తి, డిఈజి శ్రీనివాస్,డిఈసత్యనారాయణ,ఏఈలు బిమోహన్ కృష్ణ, జి జయశంకర్, కేశ్రీనివాస్,ఎం దుర్గారావు,వివిరామన్ రావు,ఎం ఉదయ శంకర్ తదితరులు పాల్గొన్నారు.సమావేశం అనంతరం ఆగర్తిపాలెం ప్రాంతంలో దట్టంగా గుర్రపు డెక్క,తూడుతో నిండిన మొగల్తూరు డ్రైన్ను మంత్రి రామానాయుడు పరిశీలించారు. ఆయనతోపాటు రైతులు కోడి విజయభాస్కర్, పాముల రజిని కుమార్, గాదిరాజు అర్జున్ రాజు, చెల్లబోయినసహదేవుడు,రాయిప్రసాద్,అందే కోటి వీరభద్రం, ఉంగరాల నరసింహారావు,నున్న బోయిన సత్యనారాయణ,విప్పర్తి చిరంజీవి, మేడిది జాన్ రాజు పంచ గళ్ళ సైమాన్,కోటి రాంబాబు, రాచమల్ల మీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో పోటీచేసిన అభ్యర్థుల ఖర్చుల వివరాలు సమర్పించేందుకు సిద్ధంగా ఉండాలి





### - జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఇటీవల సార్వత్రిక ఎన్నికల్లో పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబం ధించి ఎన్నికల్లో పోటీచేసిన అభ్యర్థుల తుది అక్కౌంట్స్‌ను వ్యయ పరిశీలకు లకు అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు జిల్లా కలెక్టర్ వె.ప్రసన్నవెంకటేష్ ఆదేశించారు.

బుధవారంస్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో పార్లమెంట్,అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి అభ్యర్థుల ఎన్నికల వ్యయం, ఇతర ఎన్నికల అంశాలపై రిటర్నింగ్ అధికారులు, సంబంధిత అధికారులతోకలెక్టర్ప్రసన్న వెంకటేష్ సమీక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో పోటీచేసిన ప్రతి అభ్యర్థి ఎన్నికల వ్యయఖర్చుకు సంబంధించి అభ్యర్థి వారీగా సక్రమంగా తుదిఅక్కౌంట్స్ వ్యయ పరిశీలకులకు సమర్పించ వలసి యుంటుందన్నారు. ఈ నెలలో వ్యయ పరిశీలకులు జిల్లాకు రానున్నారని వారు అభ్యర్థుల తుది అక్కౌంట్స్‌ను పరిశీలిస్తారన్నారు. ఈదృష్ట్యా అభ్యర్థులు అక్కౌంట్స్ పరిశీలన పూర్తి చేసుకోవల్సి వుంటుందని, ఇందుకు సంబంధించి తగు సమాచారాన్ని వారికి అందజేయాలన్నారు.

అనంతరంనియోజకవర్గాలవారీగా ఎన్నికలకు సంబంధించిన నిధులు విడుదల,వ్యయం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ సమీక్షించారు.సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి, ఐటిడిఎపివోయం.సూర్యతేజ,డిఆర్‌ఓడి.పుష్పమణి,రిటర్నింగ్ అధికారులు ఎన్ఎస్‌కె.ఖాజావలి, వై.భవానీ శంకరి, కె.భాస్కర్, కలెక్టరేట్ ఎవో కె.కాశీవిశ్వేశ్వరరావు, సహాయ రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

## ఇసుక ర్యాంపుల వద్ద సిసి కెమెరాలు

- అక్రమ రవాణా చేసే వారిపై కేసులు,వాహనాలు సీజ్
- ఐటిడిఏ పీఓ సూర్యతేజ



**కుక్కునూరు,మేజర్‌న్యూస్ :**కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లోని ఇసుక ర్యాంపులలో ఇసుక అక్రమ రవాణా జరగకుండా సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఐ.టి.డి.ఏ ప్రాజెక్ట్ అధికారి ఎం.సూర్యతేజ చెప్పారు. జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లోని ఇసుక ర్యాంపుల ద్వారా ఇసుక అక్రమ రవాణా జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకున్నామన్నారు. కుక్కునూరు,వేలేరుపాడు మండలాలలోని దాచారం, వింజరం, ఇబ్రహీంపట్నంలోని 2 రీచ్‌లు,రుద్రమకోట గ్రామం నందు 2 రీచ్‌లలో సోలార్ విధానంతో పనిచేసే సిసికెమెరాలు ఏర్పాటు చేయడంతోపాటు, రెవిన్యూ సిబ్బందిని కూడా 24 గంటలపాటు నిరంతర పర్యవేక్షణకు చర్యలు తీసుకున్నామ న్నారు. ఎక్కడైనా ఇసుక అక్రమ రవాణా జరిగితే ఉపేక్షించేది లేదని, అక్రమ రవాణా చేసే వారిపైక్రిమినల్‌కేసులు నమోదు చేయడంతోపాటు, వాహనాల ను సీజ్ చేస్తామని ప్రాజెక్ట్ అధికారి సూర్యతేజ హెచ్చరించారు.

## గ్రామాల్లో శాంతి కమిటీలు ఏర్పాటు

### - డీఎస్పీ సురేష్ కుమార్ రెడ్డి



**టి.నరసాపురం,మేజర్‌న్యూస్:** పోలవరం నియోజకవర్గంలోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో గ్రామాల్లో శాంతి కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు పోలవరం డీఎస్పీ ఎన్.సురేష్ కుమార్ రెడ్డి తెలిపారు. వార్షిక తనిఖీల్లో భాగంగా టి.నరసాపురం పోలీస్ స్టేషన్ ను బుధవారం ఆయన సందర్శించారు. ఈసందర్భంగా ఎస్సై దుర్గా మహేశ్వరావుతో కలిసి ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా గ్రామ పెద్దలు, అన్ని పార్టీల నాయకులతో కలిసి కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ప్రజలు ఆహ్లాదకర,స్వేచ్ఛాయుత వాతావరణంలో కలిసి,మెలిసి జీవించేందుకు పోలీస్ స్టేషన్ ల పరిధిలో గ్రామాలను పోలీసులు దత్తత తీసుకుంటారని, తద్వారా ఆగ్రామాల్లో అవాంఛనీయ సంఘటనలు జరిగే అవకాశం ఉండదన్నారు. ఇందుకోసం ప్రజల సహకారం ఎంతో అవసరం ఉంటుందన్నారు. అలాగే జూద క్రీడలు నిర్వహించేవారు,ముఖ్యంగా బెట్టింగ్స్ నిర్వహించేవారిపై చర్యలు తీసుకుంటామని డి.ఎస్.పి హెచ్చరించారు.అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు ప్రోత్సహించే వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.ర్యాలీలు, సమావేశాలు, ఊరేగింపులు జరిపే వారు తప్పనిసరిగా పర్మిషన్ తీసుకోవాలని తెలిపారు. గ్రామాల్లో ఇప్పటికే కేసులు ఉన్నవారికి ఇకపై మరో కేసు నమోదైతే బైండోవర్‌గా ప్రకటించి నగదు వసూలు చేస్తామని డి.ఎస్.పి వెల్లడించారు. అలాగే వివిధ సమస్యలు ఉన్నవారు నేరుగా పోలీస్ స్టేషన్‌కి వచ్చిఫిర్యాదు చేసుకోవచ్చుని, మధ్యవర్తులను నమ్మొద్దు అని డీఎస్పీ సురేష్ కుమార్ రెడ్డి తెలిపారు.

## ఎమ్మెల్యే బడేటి చంటికి ఉపాధ్యాయుల శుభాకాంక్షలు



**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణ (చంటి)ని పలువురు ఉపాధ్యాయ నాయకులు బుధవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేని సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ముస్లిం సంచార జాతుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ జావీద్,ఉపాధ్యాయ నాయకులు జే.జి.ఏ స్టీవెన్, పిట్టా ఫెడరిక్ బాబు, కందుల రాంబాబు, ఎంబీసీ సుధాకర్,ఎం జైరామ్ తదితరులు పాల్గొన్నారు.

# వేగవంతంగా బి.పి.హెచ్.యుల నిర్మాణాలు

### -జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశం



**భీమవరం,మేజర్ న్యూస్:** బుధవారం స్థానిక జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ వైద్య ఆరోగ్యశాఖ,రోడ్లు భవనాలుశాఖ అధికారులతో సమావేశ మై బి.పి.హెచ్.యు(బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్) లనిర్మాణాలపైఆరాతీశారు .జిల్లాలోయండగండి, పోడూరు, బి.పి.హెచ్.యులు స్లాబ్‌దశలో ఉన్నాయని,అత్తిలిలోనిర్మాణంప్రారంభమైందని,ఎల్‌బిచర్ల, దొడ్డిపట్లలలో నిర్మాణాలను ప్రారంభిం చాల్సి ఉందని అధికారులు కలెక్టర్ వివరించారు.ఈ విషయమై కలెక్టర్ స్పందిస్తూ నిర్మాణంలో ఉన్నవి వెంటనే పూర్తిచేసిన అందుబాటులోనికి తీసుకురావాలని,అలాగే నిర్మాణాలు చేపట్టాల్సిన రెండు బిపిహెచ్ యూనిట్ల నిర్మాణాలకు వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నేషనల్ హెల్త్ ప్రోగ్రాం కింద నిర్మాణాలను చేపట్టడం జరిగిందని, నిధులు కొరత లేదని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.

ఈ సమావేశంలో డిఎం అండ్ హెచ్ ఓ డా.డి.మహేశ్వరరావు, జిల్లా రోడ్లు భవనాల శాఖ అధికారి ఎల్ లోకేశ్వరరావు, ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ హనుమాన్ శోభాయాత్ర బైక్ ర్యాలీ

### ఛత్రపతి శివాజీని ఆదర్శంగా తీసుకోవాలి : గారపాటి చౌదరి





**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** ఛత్రపతి శివాజీ మహారాజ్ పట్టాభిషేక మహోత్సవం సందర్భంగా శ్రీ హనుమాన్ శోభాయాత్ర బైక్ ర్యాలీ బుధవారం జంగారెడ్డిగూడెంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జంగారెడ్డిగూడెం మండలం మద్ది ఆంజనేయస్వామి గుడి వద్ద ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి, ఆర్ఎస్ఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఓలేటి సత్యనారాయణ హనుమాన్ విగ్రహానికి పూజ నిర్వహించిన అనంతరం జెండా ఊపి హనుమాన్ శోభాయాత్ర బైక్ ర్యాలీని ప్రారంభించారు. పెద్దసంఖ్యలోతరలివచ్చినశివాజీ మహారాజ్, హనుమాన్ భక్తులు బైక్‌ర్యాలీలో పాల్గొన్నారు. జంగారెడ్డిగూడెం పట్టణంలోని ప్రధాన వీధుల గుండా బైక్ ర్యాలీ సాగి కొత్తపేట ఆంజనేయ స్వామి గుడి వద్ద ముగిసింది. ఈ సందర్భంగా గారపాటి సీతారామాంజనేయ చౌదరి మాట్లాడుతూ ప్రతి భారతీయుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకొని దేశ, ధర్మ పరిరక్షణకు కృషి చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో మద్ది ఆంజనేయ స్వామి ఆలయ ఈవో కొండలరావు, ఆర్ఎస్ఎస్ సెక్రటరీ వెంకటస్వామి, దెందులూరు నియోజకవర్గం బిజెపి కన్వీనర్ గుమ్మడి చైతన్య పెద్ద సంఖ్యలో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు,బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణతో జీవకోటికి సహకారం

### - బొకేలు వద్దు-పండ్ల మొక్కలే ముద్దంటూ ఎమ్మెల్యే చింతమనేని సూచన



**పెదవేగి,మేజర్‌న్యూస్:** పర్యావరణ పరిరక్షణతో జీవకోటికి సహకారం లభిస్తుందని, ప్రతిఒక్కరూ పర్యావరణ హితంకోసం కృష్టి చేయాలని దెందులూరు శాసనసభ్యుడు చింతమనేని ప్రభాకర్ అన్నారు.పెదవేగి మండలం దుగ్గిరాలలోని క్యాంపు కార్యాలయంలో బుదవారంం అధికారులు, ప్రజా ప్రతినిదులు,పార్టీ నాయకులు చింతమనేనిని కలిసి,పూలమొక్కలు,బొకేలుఇచ్చి అభినందించారు.ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ మొక్కలు నాటి,చెట్లనుపెంచితేపర్యావరణం సాధ్యపడుతుం దన్నారు. బొకేలు అనేవి అలంకార ప్రాయమే అది ఒక మొక్కను ఇస్తే,దానిద్వారాపర్యావరణం కాపాడడానికి పిలవుతుందని ఆయన చెప్పారు. పెరిగిన ఉష్ణోగ్రతలను తగ్గించడానికి చెట్లు దోహదపడ తాయని ,చెట్ల'పెంపకానికిప్రతి బాధ్యత తీసుకో వాలని ఆయన సూచించారు.

తనదగ్గరకు వచ్చేవారు కపై బొకేలు కాకుండా పండ్ల మొక్కలను తీసుకురావాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలోఇనసిన గన్నవరం నియోజకవర్గ సమన్వయకర్త చలమట్టి రమేష్బాబు టిడిపి నాయకులుతాతసత్యనారాయణ,బొప్పన సుదాకర్,మాగంటి నారాయణప్రసాద్‌లాపేటి శ్రీనివాసరావు,మేరుగునాగరాజు. సామర్తి గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## 11 మంది తల సేమియా చిన్నారులకు రక్త మార్పిడి




**ఏలూరు,మేజర్ న్యూస్:** ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్న రెడ్ క్రాస్ తల సేమియా భవనంలో 11 మంది తల సేమియా,సికిల్ సెల్ ఎనీమియా చిన్నారులకు రక్త మార్పిడి చికిత్స నిర్వహించినట్లు జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ బివి కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రపంచ సికిల్ సెల్ ఎనీమియా నివారణ దినోత్సవం జరుపుకుంటున్నం అన్నారు. సికిల్ సెల్ అనేది జన్యుపరమైన,రక్త సంబంధిత వ్యాధి అని, ముఖ్యంగా గిరిజన ప్రాంతాలలో ఈ వ్యాధిగ్రస్తులు ఎక్కువగా ఉంటున్నారని అన్నారు. పౌష్టికాహారం,వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలని కృష్ణారెడ్డి తెలిపారు. బుధవారం తల సేమియా చిన్నారులతో పాటు వారి తల్లిదండ్రులకు భోజనాలు,డ్రై ఫ్రూట్స్ ను పంపిణీ చేసిన మానవత సభ్యులు పరిమి భాగ్యలక్ష్మి ,దేవినేని భాస్కర్ రావుకు అభినందనలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ కార్యదర్శి కేబీ సీతారాం,డాక్టర్ ఆర్ఎస్ఆర్కే వరప్రసాద రావు, గౌరవ కార్యదర్శి కడియాల కృష్ణారావు, రత్నాకరరావు, పరిమి భాగ్యలక్ష్మి, దేవినేని భాస్కరరావు, కె.వి రమణ తదితరులు పాల్గొన్నారు.

## కారును ఢీకొట్టిన బైక్

### - ఒకరు మృతి,మరొకరి పరిస్థితి విషమం




**పెంటపాడు,మేజర్‌న్యూస్:** పెంటపాడు గోయింక ప్రభుత్వ కళాశాల సమీపంలో ఎదురుగా వస్తున్న కారును ఢీ కొట్టిన ద్విచక్ర వాహనం. ద్విచక్ర వాహనంపై ఉన్న పులగం కిషోర్ రెడ్డి (20), సత్తి మణికంఠ రెడ్డి 21 లకు తీవ్ర గాయాలు కావడంతో తాడేపల్లిగూడెం గ్రామీణ పోలీస్ స్టేషన్ సమీపంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ కిషోర్ రెడ్డి మరణించగా, సత్తి మణికంఠ రెడ్డిని మెరుగైన చికిత్స కోసం రాజమండ్రి ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. తలపై భాగం కన్ను భాగాలకు బలమైన గాయాలు కావడం తీవ్ర రక్తస్రావం జరిగింది.ప్రమాదానికిగలపూర్తి కారణాలు తెలియవలసి ఉంది. సంఘటన స్థలానికి చేరుకున్న పెంటపాడు పోలీస్ సిబ్బంది కేసు నమోదు చేసే విచారిస్తున్నారు. రెండవ వ్యక్తికి బ్రెయిన్‌లో బ్లడ్ క్లాట్ అయ్యింది. ఊపిరితిత్తులలోకి రక్తం చేరింది.ప్రస్తుతం రాజమండ్రి బొల్లినేని హాస్పిటల్ లో వెంటిలేటర్‌పై ఉన్నారు. అత్యవసరంగా ఆపరేషన్ చేయవలసి ఉంటుందని వైద్య సిబ్బంది తెలియజేశారు.

## కేజీహెచ్ స్కూలులో స్టూడెంట్ కిట్స్ అందజేత



**నర్సాపురం,మేజర్‌న్యూస్ :**విద్యా సంవత్సరం ప్రారంభం కావటంతో కస్తూరిబా హైస్కూల్లోని విద్యార్థులకు బుధవారం స్టూడెంట్ కిడ్స్‌ను హై స్కూల్ కరస్పాండెంట్ జిఎస్‌వి శేఖర్, విద్యా కమిటీ చైర్మన్ ఈదాకృపానందం అందజేశారు.ఈసందర్భంగావారు మాట్లాడుతూ విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రారంభంలోనే అవసరమైన సామాగ్రిని ప్రభుత్వం అందజేస్తుందని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ప్రధానోపాధ్యాయులునల్లంరాజు, ఉపాధ్యాయులుసుప్రియ,సోనీ,జిఎస్ కృపావరం, శ్రీనివాస్తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ పాలెంలో శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వార్షికోత్సవం



**నరసాపురం రూరల్,మేజర్ న్యూస్ :** మండలంలోని యర్రం శెట్టి వారి పాలెంలో శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి 14వ వార్షికోత్సవం ఘనముగా నిర్వహించారు. బుధవారం వైభవముగాఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పరిసర ప్రాంత గ్రామాల నుండి భక్తులు విశేషముగావచ్చిస్వామివారి కల్యాణములు తిలకించి స్వామివారి తీర్థ ప్రసాదములు స్వీ కరించారు. ఈ సందర్భంగా అఖండ అన్నసమారాధనఏర్పాటు చేశారు.యర్రంశెట్టి బాబులునాగ ముత్య మాంబ, కూన నపరెడ్డి చంటి,యర్రం శెట్టి మోహన్ రావు,నందుల సత్యప్రసాద్ దంపతులు స్వామివారికి అభిషేకం చేసి,కళ్యాణంలో పాల్గొన్నారు.

సూర్య

పశ్చిమ గోదావరి

గురువారం

20 జూన్ 2024

2

# పొన్నమండకి నివాళులర్పించిన బర్రె ప్రసాద్



**నర్సాపురం,మేజర్‌న్యూస్** : మత్స్యకారుల సమస్యల కోసం పోరాటం చేసి మరణించిన పొన్నమండ నాగేశ్వరరావు అమరుడని రాష్ట్ర మత్స్య కార సంఘం అధ్యక్షుడు బర్రె ప్రసాద్ అన్నారు. బుధవారం పొన్నపల్లి లోని నాగేశ్వరరావు నివాసంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ ఎవరికీ ఏసమస్య వచ్చిన నాగేశ్వరరావుముందుండి పోరాడేవారని,తెలుగుదేశం పార్టీలో కూడా మరణించేవరకు క్రియాశీల కంగా వ్యవహరించారని అన్నారు. ఈ కార్యక్రమంలోకొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్,కొల్లు పెద్దిరాజు, జక్కం శ్రీమన్నా రాయణ, కోరాడ పాపారావు తదితరులు పాల్గొన్నారు.

# పెదవాగు కాలువ మరమ్మతులు చేపట్టాలి



**వేలేరుపాడు,మేజర్‌న్యూస్** : పెదవాగు కాలువ మరమ్మ త్తులు చేపట్టాలని సీపీఐ మాస్ లైన్ ప్రజాపంథా ఆధ్వర్యంలో బుధవారం కేఆర్‌పురం ఐటీడీఏ కార్యాలయంలో వినతీపత్రాన్ని సమర్పించారు. కుడి,ఎడమ కాలువాలను మరామత్తుకు నోచుకోక పోవడం తో కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో 10 వేల ఎకరాల పంటలు ఎండి పోయి రైతులు అప్పుల ఊబిలోకి వెళుతున్నారని పేర్కొన్నారు. 2023 సం.లో 94 లక్షల బడ్జెట్ కేటాయింపులు చేసి పనులు ప్రారంభించ లేదని వినతీ పత్రంలో పేర్కొన్నారు. పంటలు ఎండి పోవడంతో పన్నులు కట్టలేని పరిస్థితి ఏర్పడిందని,దీని వలన ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు యస్ కె గౌస్,జిల్లా నాయకులు గడ్డాల ముత్యాల రావు, మండల కార్యదర్శి సోయం చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో జాతీయ ఎస్టీ,ఎస్సీ కమీషన్ నివేదికలు

**- జాప్యంచేస్తే ఉపేక్షించేది లేదని**
**జిల్లా కలెక్టర్ హెచ్చరిక**




**ఏలూరు,మేజర్ న్యూస్ :** జాతీయ ఎస్టీ,ఎస్సీ కమీషన్‌లో దాఖలైన ఆయా ఫిర్యాదులపైతగుచర్యలుతీసుకొని సకాలంలో నివేదికలు సమర్పించాలని జిల్లాకలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్‌సంబంధితఅధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో బుధవారం జాతీయ ఎస్టీ, ఎస్సీ కమీషన్ లోకాయుక్తా,ఎన్ హెచ్ఆర్ సి,కోర్టు కేసుల పరిష్కార తీరుపైశాఖలవారీగా సంబంధిత అధికారుల తో కలెక్టర్ సమీక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ ఎస్టీ, ఎస్సీ కమీషన్ నుంచి అందిన ఫిర్యాదులపై సకాలంలో స్పందించి సంబంధిత సమగ్ర నివేదికలను నిర్దేశించిన సమయంలో సమర్పించాలన్నారు. ఈ విషయంలో జాప్యంచేస్తే ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు. సోమవారంకి సంబంధిత కేసుల పురోగతిపై ఆయా అధికారులు నివేదికలు సమర్పించాలని ఆదేశించారు.అదే విధంగాలోకాయుక్త, జాతీయ మానవహక్కుల కమీషన్‌కు సంబంధించిన అంశాలపై కూడా పూర్తి శ్రద్ధ కనపరచి సంబంధిత నివేదికలు ఎప్పటికప్పుడు సమర్పించాలన్నారు.వచ్చేవారంకిలీగల్‌సంబంధించిఅన్ని అంశాలపై పూర్తి సమాచారం అందుబాటులో ఉండాలన్నారు.కోర్టు కేసులసత్వర పరిష్కారానికిఅధికారులుఅవసరమైనచర్యలుచేపట్టాలన్నారు. సమావేశం లో జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి, ఐటిడిఎ పివో యం.సూర్యతేజ, డిఆర్ఓ డి.పుష్పమణి, ఆర్డివోలు ఎన్ఎస్‌కె.ఖాజావలి, వై.భవానీశంకరి ,కె.భాస్కర్,వివిధశాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన పెయింటర్స్ అసోసియేషన్




**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** ఆంధ్రరాష్ట్ర జల వనరుల శాఖ మంత్రిగా నియమితులైన డాక్టర్ నిమ్మల రామానాయుడు ను మర్యాదపూర్వకంగా ది పాలకొల్లు పెయింటర్స్ అండ్ ఆర్టిస్టు అసోసియేషన్ ఆయనను కలిసి సత్కరించారు,ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు నీలం రవి, తాళ్ల బాలసుబ్రమణ్యం, వాకలపూడి బాబ్జి, బొప్పే సాంబమూర్తి, శంకర్రావు, కోరుకొండ సుబ్బారావు, తోట సత్యనారాయణ, శ్రీను సిద్దుల, కాసా కోటి వీరభద్రం, బొప్పే దుర్గాప్రసాద్, నాగేంద్ర, ఉన్న సాయి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# మాగంటిలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు,కిట్‌లు అందవేత



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** తాళ్ల ముదునూరుపాడు మాగంటి అన్నపూర్ణాదేవి ఓరియంటల్ మున్సిపల్ బాలికొన్నత పాఠశాల నందు విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, కిట్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, తాడేపల్లిగూడెం పట్టణ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గొర్రెల శ్రీధర్ విద్యార్థులకు కిట్లుఅందజేశారు.

ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తమ తల్లి తండ్రులను దృష్టిలో పెట్టుకొని బాగా కష్టపడి చదివి ఉన్నత విద్యావంతులు కావాలని కోరారు. బాల్యం నుంచే అన్ని రంగాలలో ప్రావీణ్యత సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి హనుమన్,ఉపాధ్యాయులు,బేతిరెడ్డి భాస్కరరెడ్డి పడాల బుజ్జి,ఈదుపల్లి పాపారావు,ద్వారంపూడి పల్లారెడ్డి,లక్ష్మణ్, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆంజనేయ స్వామికి మొక్కు చెల్లించుకున్న 'దేశం' అభిమాని



**నర్సాపురంరూరల్,మేజర్‌న్యూస్:** మండలంలోని కొప్పర్రు గ్రామంలో వేంచేసియున్న ఆంజనేయ స్వామి వారికి చినిమిల్లి అప్పారావు మొక్కు చెల్లించుకున్నారు. ఈయనను గ్రామస్తులు తెలుగుదేశం అప్పారావు అని పిలుస్తూ ఉంటారు. ఎన్నికలకు ముందు తెలుగుదేశం,జనసేన,బిజెపి కూటమి అధికారంలోకి రావాలని అలా జరిగితే ఆంజనేయ స్వామికి కొబ్బరికాయలు కొట్టి మొక్కు చెల్లించుకుంటానని అన్నారు. అంతే కాకుండా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రికావాలని, పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రి అవుతారని కూడాఅందరికీ చెప్పారు.ఆయన చెప్పినట్లుగానే జరగటంతో బుధవారం ఆంజనేయ స్వామికి కొబ్బరికాయలు కొట్టి మొక్కు చెల్లించుకున్నారు. తెలుగుదేశం స్థాపించిన దగ్గర నుండి ఇప్పటివరకు ఆ పార్టీకే సేవ చేస్తున్నా వ్యక్తి ఆయన. నర్సాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ గెలుపొందటం, దేశంలో బిజెపి కూడా అధికారంలోకి రావడం మూడు పార్టీల నాయకులతో కలిసి మొక్కును తీర్చుకున్నారు.

# కౌలు రైతులకు ప్రభుత్వగుర్తింపు కార్డులు ఇవ్వాలి

**- వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి కళింగ లక్ష్మణరావు డిమాండ్**



**పెంటపాడు,మేజర్‌న్యూస్:** పెంటపాడు మండలంలో ఎక్కువ శాతం కౌలు రైతులు ఉన్నారని వారికి తక్షణమే ప్రభుత్వం కౌలు రైతు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి కళింగ లక్ష్మణరావు డిమాండ్ చేశారు.ఈ విషయమై బుధవారం స్థానిక తహసీల్దారు కార్యాలయము నందుడిప్యూటీ తహసీల్దారు యు.వెంకటేశ్వర్లుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా కౌలు రైతులు సార్వాసాగు పంటను ప్రారంభించారు. కౌలు రైతు పంటను పండించి ఒప్పందం ప్రకారం రైతుకు ఇవ్వాల్సిన మగతాను అందజేయడంతో, మగతా ధరఎక్కువ కావడంతో కౌలు రైతులు పెట్టుబడి పెట్టలేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ నష్టపోతున్నారని అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం నాయకులు బండారు శ్రీనివాసరావు మాట్లాడుతూ కౌలుకు తీసుకున్న రైతులు అప్పులు తీసుకుని పంటలు పండిస్తున్నారని, అటు వంటి వారికి ప్రభుత్వం కౌలు రైతు గుర్తింపు కార్డుని ఇచ్చి సత్వరమే ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెంటపాడు మండల రైతు సంఘం నాయకులు వంకా అప్పారావు,కొణతాల నాగరాజు,దేపల్లి సుబ్బారావు, కిల్లాడి చిన్నయేసు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ పెద్దింటి అమ్మవారి హుండీ లెక్కింపు



**కైకలూరు,మేజర్ న్యూస్:** కొల్లేటికోట గ్రామంలో వేంచేసియున్న శ్రీ పెద్దింటి అమ్మవారి దేవస్థానం నందు నెలకొల్పబడిన హుండీలను వి.సుదకర్ తనిఖీ అధికారి దేవాదాయ ధర్మదయ శాఖ గుడివాడ వారి పర్యవేక్షణలో తెరచి అందు వచ్చిన కానుకలను లెక్కించగా 62 రోజులకు గాను రూ.7,63,487 లు నగదు రూపన ఆదాయం వచ్చిందని తెలిపారు. ఆలయ ప్రాంగణంలో శ్రీ అమ్మవారి దేవస్థానం నకు భక్తులచే సమర్పించబడు కొబ్బరికాయలో సగం చెక్కలను ప్రోగుచేసుకొని తీసుకొనిపోవు లైసెన్స్ హక్కునకు టెండర్ బహిరంగ వేలంపాట నిర్వహించారు. పాట పాటదారులు ఎవరు రానందునపాటనుతత్కాలికముగా వాయిదా వేయడమైనదని ఆలయ కార్యనిర్వహణాధికారి కె.వి గోపాలరావు ఒక ప్రకటనలో తెలియజేసినరు.ఈకార్యక్రమంలో ఆలయ సిబ్బంది, శ్రీ పెద్దింట్లమ్మ సేవాసమితి పందిరిపల్లి గూడెం,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# 'నేను బడికి పోతా' కార్యక్రమంపై సమీక్ష



**భీమడోలు,మేజర్‌న్యూస్** : భీమడోలు మండల పరిధిలో 'నేను బడికి పోతా' కార్యక్రమం లక్ష్యాలను నూరు శాతం పూర్తి చేయాలని భీమడోలు మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి టి.స్వర్ణలత కోరారు. భీమడోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నేను బడికి పోతా కార్యక్రమం పై మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి బుధవారం సమీక్ష నిర్వహించారు. మండల విద్యాధికారులు శ్రీనివాసరావు, భాస్కర కుమార్ పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమానికి మండల పరిధిలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు, సమగ్ర శిక్షా సిబ్బంది హాజరయ్యారు. కార్యక్రమంలో ఇంతవరకు కొనసాగిన బడికి పోతా కార్యక్రమ ప్రగతి, సాధించిన లక్ష్యాలు, కార్యక్రమం విజయవంతం చేయటానికి చేపట్టవలసిన తదుపరి చర్యలపై మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి అంశాల వారీగా సమీక్షను నిర్వహించారు. అనంతరం మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి మాట్లాడుతూ,. విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేరే విధంగా ఉపాధ్యాయులు వారిని చైతన్య పరిచే కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. 10వ తరగతి ఉత్తీర్ణులైన బాలికలు కాలేజీల్లో చేరే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఒకవేళ విద్యార్థినిలు కాలేజీల్లో చేరేందుకు ఏవైనా ఇబ్బందులు ఏర్పడితే,వాటిని గుర్తించి తమ పరిధిలో పరిష్కరించి వారు సైతం కాలేజీలలో కొనసాగే విధంగా ప్రయత్నాలను చేయాలన్నారు. వారు చేసే ప్రయత్నాలకు మండల స్థాయిలో తన అధ్యక్షతన గల మండల టీం సహాయ ,సహకారాలు అందజేస్తుందని హామీ ఇచ్చారు.

# పొలసానిపల్లి లోతట్టు ప్రాంతాల్లో ముంపు నివారన చర్యలు



**భీమడోలు,మేజర్‌న్యూస్:**వానలుకురుస్తున్న నేపథ్యంలో పొలసానిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని లోతట్టు,ముంపు ప్రాంతాలలో ముంపు నివారణ కోసం ముందస్తు చర్యలు చేపట్టినట్లు సర్పంచ్ షేక్ రహీమా బేగంహసేనతెలిపారు. సాధారణంగా ద్వారకాతిరుమల మండలం ఎగువ ప్రాంతాల నుంచి వరద నీరు పొలసానిపల్లి గ్రామం మీదుగా భీమడోలు జంక్షన్‌కు చేరుతుంది.ఈనేపథ్యంలో గ్రామానికి ముంపు బెడద ఉంటుంది. దీనిని గుర్తించిన సర్పంచి ఆధ్వర్యంలోని పంచాయతీపాలకవర్గం ముంపు నివారణ ముందస్తు చర్యలలో భాగంగా మురుగు కాలువలను బాగుచేస్తున్నారు.ప్రవాహాలకుఅడ్డంగా ఉండే చిన్నచెట్లు ,చెత్తను తొలగించే కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. తరచుగా ముంపు బెడద ఎక్కువగాఉండే బి.సి.కాలనీలో కార్యక్రమాలు ప్రారంభించినట్లు సర్పంచ్ తెలిపారు.

# చదువుతోనే అభివృద్ధి

**- చైర్ పర్సన్ బర్రె వెంకటరమణ**



**నరసాపురం,మేజర్ న్యూస్** : చదువుకోవటం ద్వారానే వ్యక్తులు, సమాజం అభివృద్ధి అవుతుందని మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ అన్నారు. బుధవారం నిప్పులేటి హైమవతి బాబి మునిసిపల్ మైస్కూల్లో విద్యార్థినీ విద్యార్థులకు స్టూడెంట్ కిట్స్ పంపిణీచేశారు. ఈసందర్భంగాఆమె మాట్లాడుతూ పేద విద్యార్థులు చదువుకోవడానికి ప్రభుత్వాలు ఎన్నో అవకాశాలు కల్పిస్తున్నాయని, అవసరమైన సామాగ్రిని అందజేస్తున్నాయని అన్నారు.

ఈకార్యక్రమంలో పాఠశాలప్రధానోపాధ్యాయలుబి సూర్యకుమారి, మాట్లాడుతూ 10వ తరగతి ఫలితాలలో తమ పాఠశాల విద్యార్థులు చక్కటి ప్రతిభ కనబరచ్చారని, పాఠశాల విద్యార్థుల సంఖ్య కూడా క్రమ0గా పెరుగుతుందని తెలిపారు.ప్రత్యేక అతిధిగా విచ్చేసిన పాఠశాల విశ్రాంత ఉపాధ్యాయులు ఆర్ ఆర్ కే రాజు విద్యార్థులకు ఇంకా ఏమయినా నోటు పుస్తకాలు అవసరమయిన తాను అందజేస్తానని అన్నారు.కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ పాలూరి నరసింహారావు, పాఠశాలవిద్యాకమిటీ చైర్మన్‌బళ్ళనాగ వెంకటేశ్వర్లు, బళ్ళ తాతాజి,తదితరులు పాల్గొన్నారు.

# సేవలు నాణ్యంగా ఉండాలి



**చిన్నారులు,గర్భిణీ స్త్రీలు, బాలింతల పధకాలపై కలెక్టర్ సమీక్ష**

**భీమవరం,మేజర్‌న్యూస్:** స్థానిక వశిష్ట సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ బుధవారం జిల్లా మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ అధికారి, సిడిపిఓలు, సూపర్వైజర్‌లతో క్షేత్రస్థాయిలో వారు అందిస్తున్న సేవలుపై సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూచిన్నారులకు, గర్భిణీ స్త్రీలు, బాలింతలకు అందించే సేవలలో ఎట్టి పరిస్థితుల్లోనాణ్యతాలోపం ఉండకూడదన్నారు. అంగన్వాడిలోని చిన్నారులలో ఎత్తు,బరువు తక్కువగా వున్న చిన్నారులపై ప్రత్యేక దృష్టిదారించాలని తెలిపారు.తరచూ సిడిపిఓలు, సూపర్వైజర్లు క్షేత్రస్థాయిలో సందర్శించి వారికి అందుతున్న సేవలను రికార్డుల్లో నమోదు చేయాలన్నారు. రక్తహీనత కలిగిన గర్భిణీ స్త్రీలు తీసుకోవాల్సిన టాబ్లెట్లు, ఆహారంపై వారికి విపులంగా అవగాహన కల్పించాలన్నారు. ఐరన్ టాబ్లెట్లు, పాలు, గుడ్లు క్రమం తప్పకుండా తీసుకునేలా ప్రోత్సహించాలన్నారు.గర్భిణీ స్త్రీలకు అందించిన పౌష్టికాహారంగ్రుడ్లులుఆమెతీసుకుంటున్నారోలేదోతరచూ పరిశీలించాలన్నారు.ఏదైనా ఆరోగ్య సమస్యలు వస్తే పీహెచ్సితో సమన్వయం చేసుకోవాలని సూచించారు. శిశు మరణాలు, ప్రసూతి మరణాలు జరగకుండా ప్రతి ఒక్కరి విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ అధికారి బి.సుజాతరాణి,సిడిపిఓలు,సూపర్వైజర్లు,పాల్గొన్నారు.

# విజయవంతమైన రైతు కూలీ సంఘం ఆంధ్రప్రదేశ్ సభలు




**ఏలూరు,మేజర్ న్యూస్:** రైతు ఉద్యమాలకు కేంద్రమైన ఏలూరులో రైతు కూలీ సంఘం (ఆం ప్ర) రాష్ట్ర మహాసభలు 15,16,17న టుబాకో మర్చంట్ అసోసియేషన్ హాల్ నందు స్ఫూర్తిదాయ కమైన వాతావరణంలో విజయవంతంగా జరిగాయని రాష్ట్ర అధ్యక్షులు సింహాద్రి ఝాన్సీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు . 15వ తేదీ జరిగిన ప్రారంభ సభ, ప్రదర్శన, మున్సిపల్ ఆఫీసు వద్ద జరిగిన బహిరంగ సభ ఉత్తేజ పూరిత వాతావరణంలో జరిగాయి. 16వ తేదీన వ్యవసాయ రంగ సంక్షోభం- పాలకుల విధానాలు- పరిష్కార మార్గాలు అనే అంశంపై నేను ఆహ్వానించిన ప్రముఖులు మేధావులు వచ్చి ఇచ్చిన విలువైన ఉపన్యాసాలు సందేశాలు సభికులను ఎంతో ఉత్తేజాన్ని కలిగించాయి. 17వ తేదీన ప్రతినిధుల సభ నిర్వహించు కొని కొత్త కమిటీని,వివిధసమస్యలపై తీర్మానాలను మహాసభఆమోదించింది.

ఈ మహాసభలకు సహకరించిన ఆహ్వాన సంఘ సభ్యులకి, హోల్సేల్,రిటైల్ కూరగాయల వ్యాపారస్తులకి, చిల్లర వర్తకులకి, ఏలూరు నగర ప్రజలకి మేధావులకి ప్రజాతంత్ర వాదులకుఅందరికీ ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నామన్నారు.

# బావి భారత ప్రధాని రాహుల్ గాంధీ



**ఏలూరు,మేజర్ న్యూస్:** ఏలూరు జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో బుధవారం మాజీ ఏఐసీసీ అధ్యక్షులు, బావి భారత ప్రధాని రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు రాజనాల రామ మోహన్ రావు ఆదేశానుసారం నగర కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి ప్రతాప సుబ్రహ్మణ్య శర్మ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశానికీ రాహుల్ గాంధీ నాయకత్వం అవసరమని భారత జోడో యాత్ర ద్వారా ప్రజల్లో మమేకమై కష్టసుఖాలను తెలుసుకుని ప్రజా నాయకుడిగా పేరుతెచ్చు కున్నారని, ఆయన ఆలోచనా విధానాలు దేశ భద్రతకు ప్రతీ క అని రాబోయే రోజులలో ఆయనని ప్రధానిగా చూడటం తధ్యం అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో లంకా రామ్మోహన్, తాళ్లూరి చక్రవర్తి, కొమ్మన సాంబాశివరావు, దాసరి రాంప్రసాద్ తీడ సత్యనారాయణ, దండోబోయిన చంద్రశేఖర్, సాదే బాబు ప్రసాద్, నలగట్ల అనిల్ కోసూరి చంద్రకాంతం,కెఎస్ఎన్ మూర్తి,సేవాదళ్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# బడి బయట బాలలను పాఠశాలలో చేర్పించాలి



**ఏలూరు రూరల్,మేజర్‌న్యూస్:** ఏలూరు రూరల్ మండలం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వైయస్సార్ నగర్ నందుబుధవారం 'నేను బడికి పోతా' కార్యక్రమంలో భాగంగా పాఠశాల పిల్లలు, పిల్లలతల్లిదండ్రులతో విద్యా సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయిని జయలక్ష్మి అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా ఏలూరుమండల ఎంఈఓ-2ఆర్.రంగయ్య పాల్గొన్నారు, ఇంకాఈకార్యక్రమంలో పోనంగిపాఠశాల ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు కందుల రాంబాబు, పాఠశాల సిబ్బంది, అదేవిధంగా వైయస్సార్ నగర్ పాఠశాల సిబ్బంది లక్ష్మి టీచర్ , జీ.జే.ఎ. స్టీవెన్, సూర్య కుమారి,కిరణ్ కుమారి పాల్గొన్నారు, ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంఈఓ ఆర్.రంగయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నేను బడికి పోతా కార్యక్రమంలో భాగంగా బడి బయట ఉన్న పిల్లలను అనగా 14 సంవత్సరాలు లోపు ఉన్న పిల్లలందరూ పాఠశాలలో చేర్పించే కార్యక్రమంలో భాగంగా వైయస్సార్ నగర్ విచ్చేసానని అన్నారు. బాగా చదువుకున్నప్పుడే పిల్లలకు భవిష్యత్తు ఉంటుందని ప్రభుత్వం పిల్లలను దృష్టిలోపెట్టుకొనిఅన్ని రకాల వసతులు, బుక్స్,బ్యాగ్,,షూ, యూనిఫామ్ అందజేస్తుందని పిల్లలందరికీ నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందిస్తున్నారని తెలియజేశారు. తదనంతరం అందరూ ర్యాలీగా 'బడిలోనే శిక్షణ ఉంది, బడిలోనే మంచి భవిష్యత్తు ఉంది' అని నినాదాలు చేసుకుంటూ వైయస్సార్ కాలనీలో తిరిగారు.